అత్యాధునిక సౌకర్యాలతో నేడు ప్రారంభం కానున్న తిరుపతి జిల్లా నూతన పోలీస్ కార్యాలయం విద్యుత్ వెలుగులు ప్రభాతవార్త, తిరుపతి

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి రాక

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రానున్నారని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. 26న ఉదయం 8.10 గంటలకు ఉండవల్లి నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 9:35 గంటలకు తిరుపతి ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి ఉదయం 10.05 గంటలకు సంస్కృత విద్యాపీఠానికి చేరుకుని 12 గంటల వరకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి మధ్యాహ్నం 1.10 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకొని జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 1.35 గంటలకు బైరాగిపట్టెడలోని (మీడియా కోఆర్డినేటర్) శ్రీధర్ వర్మను తన గృహంలో కలవడానికి వెళ్తారు. అనంతరం 2.05 గంటలకు ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకొని ఉండవల్లి తిరిగి వెళ్లనున్నారని కలెక్టర్ తెలిపారు.

ఏడుకొండలవాడా.... నీ దర్శనం ఏదయ్యా!

-వెంకన్న దర్శనానికి 24గంటలు

తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి: వారాంతం,వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో తిరుమల భక్తజనసంద్రంగా మారింది. గురువారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల నాలుగు కిలోమీటర్లు శిలాతోరణం వరకు క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతుంది. తిరుపతి నుండి తిరుమలకు చేరుకునేందుకు అలిపిరి టోల్‌గేట్ వద్ద సొంత వాహనాల్లో వచ్చిన భక్తులు, ట్యాక్సీల్లోని భక్తులు బారులుతీరి గంటల తరబడి తనిఖీలకు వేచిఉంటున్నారు. సాయంత్రం వరకు 47వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 25వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. అదనపు ఈఓ వెంకయ్యచౌదరి,ఆలయ అధికారులు శ్రీవారి సేవకు లతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, టీ, మజ్జిగ ,తాగునీరు పంపిణీ చేస్తున్నారు. వైకుంఠద్వార దర్శనాలకు ముందే తిరుమల నిండిపోయింది.

-అలిపిరిలో టోకెన్లు కష్టాలు:

ఇదిలా ఉండగా తిరుపతిలో టైమ్‌స్లాట్ దర్శన టోకెన్ల కోసం కష్టాలుతప్పడంలేదు. నిర్దేశించిన సమయానికి ముందుగానే టోకెన్లు జారీతో భక్తులు గందరగోళానికి గురయ్యారు. భారీగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి(1)గంట సమయంలో జారీచేసే టైమ్‌స్లాట్ (సర్వదర్శనం)ఉచిత టోకెన్లను భారీగా భక్తులు క్యూలైన్లలో చేరడంతో గురువారం ఉదయం 10గంటలకే టోకెన్లు జారీని ప్రారంభించారు. ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సిసికెమెరాల్లో పరిస్థితిని సమీక్షించారు. భక్తులను నియంత్రించడంలో పోలీసులు సహనంతో పనిచేశారని, ఎక్కడా ఎటువంటి లాఠీఛార్జీగానీ, తొక్కిసలాటజరగలేదని తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు వైభవంగా జరుపుకున్నారు. క్రైస్తవులకు ఏడాదికి ఒకసారి క్రిస్మస్ పండుగ వస్తుండటంతో ఈ పండుగను ఘనంగా నిర్వహించారు.

చిత్తూరులో

చిత్తూరు సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు.

చిత్తూరుహెల్త్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని చిత్తూరు నగర పరిధి, చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని చర్చిల్లో బుధవారం సాయంత్రం నుండి హడావుడి ప్రారంభమైంది. క్రిస్మస్ పురస్కరించుకుని బుధవారం రాత్రి చిత్తూరు నగరం, నగర పరిసరాల్లోని అన్ని చర్చిలు విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. క్రిస్మస్ పండుగ గురువారం ప్రారంభం కావడంతో తెల్లవారుజామున క్రైస్తవులందరు స్నానాలు చేసి చర్చిలకు వెళ్ళి ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చిల్లో పాస్టర్లు ఏసుక్రిస్తు జన్మం గురించి క్రైస్తవులకు వివరించారు. అనంతరం చర్చిల్లో ప్రార్థనలు జరుపుకున్న క్రైస్తవులు అనంతరం మధ్యాహ్నం నుండి విందులు, వినోదాల్లో మునిగి తేలారు. చిత్తూరు నగరం చర్చివీధిలోని సిఎస్ఐ టౌన్ చర్చి క్రిస్మస్ పుస్కరించుకుని గురువారం క్రైస్తవులతో కిటకిటలాడింది. ఈ చర్చికి భారీ సంఖ్యలో క్రైస్తవులు విచ్చేసి క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే బిటి కాంపౌండ్‌లోని బిటి చర్చి, లుక్ చర్చి, పలమనేరు రోడ్డులోని మోరే చర్చి, పలమనేరు రోడ్డులోని కేథలిక్ చర్చి, వేలూరు రోడ్డులోని షకినా ప్రార్థనా మందిరంలో పెద్ద ఎత్తున క్రైస్తవులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

తిరుపతిలో

తిరుపతిలోని షెకీనా చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు

తిరుపతి విద్య,డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని తిరుపతి నగర పరిధిలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లోక రక్షకుడైన యేసు క్రీస్తు పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక కె.బి. లే ఔట్ లోని షెకీనా చర్చిలో ఉదయం 7 గంటల నుండి రెండు ఆరాధనలుగా జరిగాయి. పాస్టర్. జోయల్ జెబస్టిన్ క్రిస్మస్ ఆరాధన క్రమమును నడిపించారు. సీనియర్ పాస్టర్. అరుల్ అరసు క్రిస్మస్ ప్రత్యేక సందేశమిచ్చారు. యేసు క్రీస్తు జన్మ అపురూపమైనదని ఆయన జన్మించినప్పుడు పశువుల పాకలో పరుండబెట్టారు. ఆయన దీనుడుగా అవతరించడం ఒక చిన్న ఊరు బెత్లహేములో జన్మించడం, ఒక ఒడ్రంగి వారి ఇంటిలో పెరగడం, ఈలోకంలో నివాసస్థలమంటూ లేకుండా సామాన్యమైన వ్యక్తిగా జీవించి లోకానికి మాదిరికరమైన జీవితం జీవించి, ప్రతి దేశములో లోకమంతట ఆయన సత్యమార్గ ములో నడిచే స్థితికి రావడం, .మానవులందరికీ పాపుల రక్షకుడుడా రావడంతో అందరికీ సంతోష కరమైన సువర్త మానముగా మారింది. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకనినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

టిటిడిపై అసత్య ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

కొండపై రావద్దు అనే అధికారం ఎవరికీ లేదు.. ఇప్పటికే 1.80లక్షల టోకెన్లు !! : టిటిడిబోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం

కుప్పం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానంపై అసత్య ఆరోపణలుచేసేవారిపై కఠిన చర్యలు తప్పవని టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం పేర్కొన్నారు. గురువారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్‌డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 30నుంచి జనవరి 8వరకు జరిగే వైకుంఠ ఏకాదశి దర్శనాలపై కొందరు సోషియల్ మీడియాలో దుష్ప్రచారం చేయడాన్ని ఖండించారు. తిరుమల కొండపైకి భక్తులు రావద్దు అని చెప్పే అధికారం ఎవరికీ లేదన్నారు. భగవంతుడి సన్నిధికి ఎవరైనా రావచ్చన్నారు. వైకుంఠ ఏకాదశికి సంబంధించి

కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం

ఇదివరకే 1.80లక్షల మందికి టోకెన్లు అందించామన్నారు. 90శాతం మేర సామాన్య భక్తులకే పెద్దపీట వేస్తున్నట్లుచెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి అన్ని చర్యలు చేపట్టిందన్నారు. గత వైఎస్సార్సీ హయాంలో టిటిడిని ఎన్ని విధాలా భ్రష్టు పట్టించారో అ ందరికీ తెలిసిన విషయమేనన్నారు. తవ్విన కొద్దీ వారి అక్రమాలు బయటపడుతున్నాయన్నారు. భక్తులకు అందించే శాలువాలు మొదలు చివరకు శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో సైతంబంగారు ఆభరణా లు మాయం అయిన సంఘటన వెలుగుచూసిందన్నారు. సమా వేశంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణు, కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, రెస్కోడైరెక్టర్ అనసూయ,కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ, కౌన్సిలర్ జిమ్‌దాము, ఉయ్యాల జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో ఘనంగా హనుమాన్ చాలీసా యజ్ఞ భజనలు

కాణిపాకం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో గురువారం శ్రీహనుమాన్ చాలీసా యజ్ఞ భజన గానామృతం కార్యక్రమంనుఅత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరామాంజనేయ నామ సంకీర్తన భజన మండలి ఉదయ్ కుమార్ శర్మ భాగవతార్ చెన్నై, చిత్తూరు జిల్లా హనుమాన్ భక్తులు జగదీష్, భాస్కర్‌రావుల వారిచే స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం నుండి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా భజన బృందంచే హనుమాన్ చాలీసా మహా యజ్ఞ భజన గానామృతం కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా 108 హనుమాన్ చాలీసా సంకీర్తనలు గానం చేశారు. ఈకార్యక్రమంలో హనుమాన్ భక్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

రగులుకుంటున్న సింహాచల కండ్రిగ భూ వివాదం

27 మందిపై పోలీసు కేసులు

శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం సింహాచల కండ్రిగ గ్రామంలో అటవీశాఖ,గ్రామస్తుల మధ్య భూవివాదం నడు స్తుంది. ఈ నేపథ్యంలో అటవీశాఖ భూముల్లో కొందరు రైతులు అక్రమంగా ప్రవేశించారని తాము నాటిన ఫలసాయం చెట్లను తొ లగించారని తాము వేసిన ఫెన్సింగ్‌ను తొలగించి ధ్వంసం చేసారంటూ సెక్షన్ ఆఫీసర్ గిరీశం ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్ బుధవారం వివరించారు.అటవీభూముల్లో అక్రమంగా ప్రవేశించిన గ్రామానికి చెందిన ఉప్పల్ గోపాల్,నరసయ్య మరి 27 మందిపై కేసు నమోదు చేసారు. ఈ సమస్య రోజు రోజుకు జటిలంగా మారుతుంది.

కోర్టులో కేసులు:భూముల్లో ప్రవేశం:

ఈ వివాదాలకు సంబంధించి కోర్టులో స్టేటస్‌కో అమలులో ఉంది. అయితే ఈ భూముల్లో మూడు రోజులుగా కొందరు రైతులు ప్రవేశించారని దాంతో మళ్ళీ వివాదం మొదటికొచ్చిందని అటవీశాఖ అధికారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.కొందరు గ్రామస్తులు అటవీశాఖ వేసిన ఫెన్సింగ్‌ను,నాటిన చెట్లను తొలగించి రైతులు నిమ్మ,మామిడి మొక్కలను నాటినట్లు రూరల్ పోలీసులకు పిర్యాదు అందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సింహాచల కండ్రిగ గ్రామంలో అటవీశాఖకు చెందిన 130 ఎరకాల భూములున్నాయి. ఈ భూముల అభివృద్ధికి ప్రభుత్వం సామాజిక అడువుల పెంపకం పథకంలో రూ.50లక్షలు మంజూరు చేసారు. ఇక్కడి అటవీభూములకు గతంలో పని చేసిన రెవెన్యూ అధికారులు కొందరు రైతులకు పట్టాలు ఇచ్చారు. దాంతో గ్రామస్తులు అటవీశాఖకు మధ్య పోరు ప్రారంభం అయ్యింది. ఈ పోరు శాంతి భద్రతల సమస్యగా మారింది.ఈ సమస్యకు సంబంధించి ఒక దశలో స్థానిక నాయకుడు ఒకరు కల్పించుకున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కలెక్టర్ వెంకటేశ్వరన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానికులను ఓదార్చారు. ప్రత్యామ్నాయం భూముల ఇస్తామని నమ్మబలికారు. కానీ ఆచరణలో సాధ్యం కాలేదు.దాంతో సమస్య మొదటికి వచ్చింది.

గోవిందుని దర్శన కోసం నడుచుకొంటూ వస్తూ...! స్కూటర్ ఢీకొని భక్తుడి మృతి

చౌడేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం పాదయాత్ర చేసుకొంటూ వస్తున్న భక్తుడిని స్కూటర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చౌడేపల్లిలో చోటు చేసుకొంది. పుంగనూరు మండలం ప్రసన్నయ్యగారిపల్లికి చెందిన గుండ్లపల్లి శ్రీరాములు(60) వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. వైకుంఠ పర్వదినం సందర్భంగా గ్రామంలోగల 50మంది వరకు భక్తులు పాదయాత్ర ద్వారా తిరుమలకు చేరుకోవాలని సాయంత్రం బయలుదేరారు. చౌడేపల్లి-పుంగనూరు ప్రధాన రహదారిలో పెద్దయల్లకుంట్లకు స్టేజీకి అతి సమీపాన శ్రీరాములు నడుచుకొంటూ వస్తుండగా వెనుక వైపు నుంచి చౌడేపల్లికి వస్తున్న టూవీలర్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటరిస్టు భాను ప్రకాష్‌కు గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కాగా అదే పాదయాత్రలో భార్య శంకరమ్మ, కుమారుడు దేవరాజు వస్తున్నారు. కళ్ళ ఎదుటే శ్రీరాములు మృతి చెందడంతో ఇరువురు భోరున విలపించారు. సమాచారం తెలుసుకొన్న ఎస్ఐ నాగేశ్వరరావు సంఘనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు శ్రీరాములు, గాయపడ్డ స్కూటరిస్టు

తిరుమలలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌సింగ్ భగవత్ శ్రీవారి దర్శనార్థం గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయన రాత్రి వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి అన్నప్రసాదం స్వీకరించారు.

శుభలేఖతో శ్రీవారి ఆశీర్వాదం అక్షింతలు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

శ్రీవేంకటేశ్వరస్వామిని నమ్మిన భక్తకుటుంబంలో నూతనంగా పెళ్ళిచేసుకునే పెళ్ళికుమార్తె, పెళ్ళి కుమారుడికి శ్రీవారి దీవెనలతోఅక్షింతలు, కుంకుమ, కంకణం,శ్రీవేంకటేశ్వరస్వామి ,పద్మావతిఅమ్మవారి ఫోటోలతో కూడిన ఆశీర్వచనం పత్రిక "కల్యాణ సంస్కృతి"పుస్తకం టిటిడి అందిస్తోంది. ప్రతి ఏడాది శుభలేఖ పంపిన లక్షకుపైగా వధూవరులకు శ్రీవారి దీవెనలతో కల్యాణం జరుగుతోంది. నూతన వధూ వరులు కోటి ఆశలతో కొత్తజీవితాన్ని ప్రారంభిస్తారు. శ్రీవారి దివ్యఆశీస్సులకు పూర్తిచిరునామాతో శుభలేఖను టిటిడికి పంపాలి. వధూవరుల కల్యాణంలో మొదటి ఘట్టంగా కంకణధారణచేస్తారు. ఉపద్రవాల నుండి రక్షించే రక్షాబంధనమైన కంకణాలను వరుడి కుడిచేతికి, వధువు ఎడమచేతికి ధరింపజేస్తారు. ఇందుకోసం పద్మావతిఅమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు కోరుతూ కుంకుమ, కంకణధారణకు కంకణం పంపుతారు.వివాహంలో భాగంగా చివరగా తలంబ్రాలు పోసే ఆచారం. నవదంపతులకు సకల మంగళాలు కలగాలిన, సత్కర్మలు పెంపొందాలని దాంపత్యం ఫలప్రదం కావాలని,బార్యాభర్తలు పరస్పరం ప్రీతిపాత్రులు కావాలని, సిరిసంపదలు కలగాలని టిటిడి కోరుతూ శ్రీవారి ఆశీస్సులతో తలంబ్రాలు పంపుతుంది.

చిత్తూరు 'సిగ'లో అభివృద్ధి సిరులు

ప్రగతి రథసారథి గురజాల జగన్ మోహన్

చిత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి

2024 ఎన్నికల్లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ నుంచి గురజాల జగన్ మోహన్ భారీ మెజారిటీతో గెలిపొంచారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు, పరిష్కరించిన సమస్యలు, మరియు భవిష్యత్ ప్రణాళికలను పరిశీలిస్తే చిత్తూరు ఒక "నవశకం" వైపు అడుగులు వేస్తోందని చెప్పవచ్చు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని కాంక్షి స్తూ అడుగులు వేస్తున్నారు. చిత్తూరు నగర ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న ప్రధాన సమస్య "తాగు నీరు". వేసవి వచ్చిందంటే చాలు బిందెలు పట్టుకుని యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి. గురుజాల ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రత్యేక దృష్టి సారించి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి నీటిని తరలించే ప్రక్రియలో ఉన్న అడ్డంకులను తొలగించారు. గత ఏడాది కాలంలో పైప్‌లైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి, నగరంలోని ప్రధాన ట్యాంకులకు నీటిని సరఫరా చేయడంలో సఫలమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0 పథకం కింద చిత్తూరు నగరానికి భారీగా నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే విజయం సాధించారు.

దీని ద్వారా నగరంలో శిథిలా వస్థలో ఉన్న పాత పైపులైన్లను తొలగించి, కొత్త పైపులైన్ల నిర్మాణం చేపట్టారు. గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు రక్షి త మంచినీటిని అందించడానికి ప్రత్యేక ఆర్.ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు. చిత్తూరులో ట్రాఫిక్ కష్టా లకు చెక్ పెట్టడానికి నగర నడిబొడ్డున ఉన్న చర్చి వీధి, బస్ స్టాండ్ రోడ్డు, గాంధీ విగ్రహం కూడలిలో రోడ్ల విస్తరణ పనులను ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేపట్టారు. ఆక్రమణలను తొలగించి, బాధితులకు సరైన నష్టపరిహారం అందించి, రోడ్లను వెడల్పు చేయడమే కాకుండా సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌తో సుందరీకరించారు. వేలూరు రోడ్డు మరియు కడప రోడ్డులను కలుపుతూ ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి కొత్త బైపాస్ మరియు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం పొందారు. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అదేవిధంగా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పునరుద్ధరించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, గనుల శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించి, గ్రానైట్ పరిశ్రమకు ఉన్న స్లాబ్ సిస్టమ్ సమస్యలను పరిష్కరిం చారు. దీనివల్ల మూతపడిన అనేక ఫ్యాక్టరీలు తిరిగి తెరుచు కున్నాయి. చిత్తూరులో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిం చడానికి, దళారుల వ్యవస్థను నిర్మూలించడానికి కొత్తగా రెండు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఎమ్మెల్యే గురజాల ప్రత్యేక శ్రద్ధతో "నీవా నది రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్" ప్రాజెక్టును తలపెట్టారు. నదికి ఇరువైపులా రక్షణ గోడల నిర్మాణం. .. వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల పార్కులు, మరియు బోటింగ్ సౌకర్యం కల్పించే దిశగా పను లు జరుగుతున్నాయి. చిత్తూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మౌలిక వసతుల కొరతను తీర్చడానికి ఎమ్మెల్యే నిధులు మరియు సీఎస్ఆర్ నిధుల ద్వారా అధునాతన పరికరాలను సమకూర్చారు. ప్రతి సోమవారం తన కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహిస్తూ, ప్రజ ల సమస్యలను స్వయంగా స్వీకరిస్తున్నారు. అధికారులను అక్కడిక

సామాజిక న్యాయం సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

– ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు !!

కుప్పం, డిసెంబర్ 25 ప్రభాతవార్త రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తోంది సిఎం చంద్రబాబునాయుడేని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాంతో కలసి మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని మోడీ సహకారంతో సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంతో సంక్షేమ పథకాలు సైతం అమలవుతున్నాయన్నారు. కుప్పం ప్రజలు తన వాళ్లు అని నమ్మిన వ్యక్తి సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. కుప్పానికి కృష్ణాజలాలు తెచ్చి కుప్పంలో వ్యవసాయం, ఉద్యానవన, డెయిరీ పరిశ్రమలు మరింత అభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. కుప్పం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు చొరవ చూపుతున్నారన్నారు. ఏదేని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కుప్పంలో తప్పుడు ప్రచారాలు సహించేది లేదన్నారు. కుప్పంలో పది లక్షల లీటర్ల పాల ఉత్పత్తి దిగుబడికి చర్యలుచేపట్టామన్నారు. పాడి సంపద పెరిగేలా ఆవులకు ఉచిత లింగనిర్ధారిత వీర్యంను 27వేల డోసులు వేయించామన్నారు. 2203కోట్లతో ఏడు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణు, కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, కడ సభ్యురాలు సుగుణమ్మ, రెస్కోడైరెక్టర్ అనసూయ, కాణిపాకండైరెక్టర్ వసంతమ్మ, కౌన్సిలర్ జిమ్‌దాము, ఉయ్యాల జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కుప్పం,డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రైస్తవులు తమ ముఖ్యపండగ క్రిస్మస్‌ను ఆనందో త్సాహాలమధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చర్చిలను సుందరంగా ముస్తాబు చేశారు. మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుప్పంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్,ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు హాజరై క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలుచేపట్టారు. కార్యక్రమంలోమున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్‌జిమ్‌దాము, కార్పోరేషన్ డైరెక్టర్లు చెక్కునత్తంమణి,వేణు,రెస్కో డైరెక్టర్ ఆర్కుగం, ఫాదర్ రెవ జయశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం : మండలంలో క్రైస్తవులు క్రిస్మస్ పండగనుఘనంగా జరుపుకున్నారు. బళ్ల, వీర్నమల, గెరిగపల్లి, రామకుప్పంలోని హోలీ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. చర్చిలను పండగ సందర్భంగా విద్యుద్దీపాలతో అలంకరించారు.

దేశంలో సంస్కరణలకు ఆద్యుడు వాజ్‌పేయి

కుప్పం, డిసెంబర్ 25ప్రభాతవార్త భారతదేశంలో సంస్కరణలకు ఆద్యుడు దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం వాజ్‌పేయి 101వ జయంతిని కుప్పంలోబిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, పళ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డా॥ శ్రీకాంత్ మాట్లాడుతూ మారుమూలగ్రామాలను పట్టణాలతో అనుసంధానించిన మహానేత వాజ్‌పేయి అన్నారు. సామాన్య స్థాయి నుంచి ఆయన అసామాన్య స్థాయికి ఎదిగారన్నారు. తన రాజకీయ చరిత్రలో అవినీతి మరకలేని నేతల వాజ్‌పేయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కౌన్సిలర్ జిమ్‌దాము, కాణిపాకం డైరెక్టర్ నరేష్, స్థానిక బిజెపి నేతలు వడివేలు, రామచంద్ర, సర్ పంచ్ సంతోష్ పాల్గొన్నారు.

రామకుప్పం : స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో దివంగత ప్రధాని వాజ్‌పేయి జయంతిని బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షురాలు రాణి జనార్ధన్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. అనంతరం వాజ్‌పేయి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో స్టేట్‌కౌన్సిల్ సభ్యుడు డా॥ ఆంజనేయప్ప, నేతలు జయరాంరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, కమలనాథ్‌రెడ్డి, నాగరాజు, కార్తీక్,సతీష్, అవినాష్‌రెడ్డి, డా॥ బాలాజీ, నాగలక్ష్మి, తులసికుమార్ పాల్గొన్నారు.

శాంతిపురంలో వాజ్‌పేయి జయంతి

శాంతిపురం,డిసెంబర్ 25 ప్రభాతవార్త

దివంగత ప్రధాని భారతరత్న వాజ్‌పేయి జయంతిని శాంతిపురంలో కూటమి నేతలుఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు గజేంద్ర, స్టేట్ కౌన్సిల్ సభ్యుడుకాశీనాథ్, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, బిజెపి నేతలు కుమార్, వీర రాఘవరెడ్డి, రమేష్, మంజునాథ్‌స్వామి, గోపీనాథ్, వెంకటేష్, సుబ్రమణ్యం తదితరులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు.వాజ్‌పేయి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా నాగభూషణంరెడ్డి

శాంతిపురం,డిసెంబర్ 25 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా శాంతిపురం మండలంకు చెందిన నాగభూషణంరెడ్డిని నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈయన గతంలో కెనమాకులపల్లి పంచాయతీ సర్పంచ్‌గా పనిచేశారు. పార్టీకి ఈయన చేస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించింది. నాగభూషణ ంరెడ్డికి జిల్లా పదవి రావడం పట్ల స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలకు చీరలు:పురుషులకు ప్యాంట్లు వితరణ

ఏర్పేడు,డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలోని ఇసిఐ చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన క్రైస్తవులు హాజరయ్యారు. ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి,రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.ఆయనకు నిర్వాహకులు ఘనస్వాగతం చెప్పారు.ఈ సందర్భంగా ఆపోస్టుల రవవైవల్ సంగంలో రెవ అల్బర్ట్ బ్రదర్ రాబర్ట్‌లు ఏర్పాటు చేసిన వస్త్ర దాన కార్యక్రమాల్లో డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంట్ షర్టులు వంద మందికి అందించారు.ఈ కార్యక్రమాల్లో ,చర్చి ఫాదర్‌లు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో వాజ్‌జేయి జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలోని పాతబస్టాండ్ కూడలి వద్ద బిజెపి సీనియర్ నాయకులు అటల్‌బీహారి వాజ్‌పేయి 101 జన్మదిన వేడుకలను పట్టణ సీనియర్ నాయకులు నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. పట్టణ సీనియర్ నాయకుడు గరికపాటి రమేష్‌బాబు సారధ్యంలో జయంతి వేడుకలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో గరికపాటి రమేష్‌బాబు, చిలకా రంగయ్య, కన్నా వెంకటేశ్వర్లు, గోపాలయ్య,కోనేటి అయ్యప్ప, భరత్‌నాయుడు, హరీష్‌రెడ్డి, ఉత్తమ్‌సింగ్,డిల్లిబాబు, పిళ్ళారి బత్తినయ్య,మోహన్‌రావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భక్తితోనే లోక కళ్యాణం-ధనుర్మాస మహోత్సవాల్లో వెల్లడి

-కోలాహలంగా కోలాటాలు-భక్తితో మార్మోగిన గంగమ్మ ఆలయ ప్రాంగణం

తిరుపతిరూరల్,డిసెంబర్25 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక భక్తి భావంతో జీవితం సుఖ సంతోషాలతో సాగి, లోక కళ్యాణం సాధ్యమవుతుందని ప్రముఖ నంది అవార్డు గ్రహీత, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు చక్రధర్ సిద్దాంతి, జానపద వృత్తి కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులిమామిడి యాదగిరి, పూతలపట్టు సి.ఐ. గోపినాథ్, తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్మెన్ మౌనిక మునిశేఖర్‌లు పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం జగనన్నకాలనీలోని ఉండాలా గంగమ్మ ఆలయంలో ఆలయ ధర్మకర్తలు కామసాని నరసింహారెడ్డి-రత్నమ్మ దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా కోలాటాలు మహోత్సవాలు కోలాహలంగా సాగాయి. అన్నమయ్య, త్యాగయ్య, కనకదాసు కీర్తనలు, భజనలు, కోలాటాలతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది. జానపద గుత్తి కళాకారుల సంఘం నాయకులు మునీంద్ర, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కేశవులు, కోలాట గురు అనిల్ వాసు దంపతులు, గాజుల రవిరాయల్, మురగయ్య తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ప్లాంట్ ద్వారాయువతకు ఉద్యోగాలు

శాంతిపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త కడపల్లి గ్రామపంచాయతీ శిలామకుల రాయి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నూతనగా ఏర్పాటు చేస్తున్న మెగా సోలార్ ప్లాంట్ ను కుప్పం ఆర్‌డీఓ శ్రీనివాసులు రాజు పరిశీలించారు. గ్రామ ప్రజలకు సోలార్ ప్లాంట్ గురించి అవగాహన కల్పించి దానివల్ల ఉపయోగాలు, గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని ప్రజలకు తెలియజే చారు. కార్యక్రమములో తహశీల్దార్ ప్రకాష్, ఎస్సైనరేష్, కడపల్లి గ్రామపంచాయతీ అధ్యక్షులు బీరేష్ , యూనిట్ ఇంచార్జ్ పెద్దన్న, దొరస్వామి , కుప్పం ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ మంజునాథ్, రవి, బాలకృష్ణ , సందీప్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

శాంతిపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త క్రిస్మస్ వేడుకలను శాంతిపురం మండలంలో ఘనంగా క్రిస్టియన్ ప్రజలు నిర్వహించారు .మండల పరిధిలోని పలు చర్చిల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పంచాయితీలకు ఎల్ఇడి లైట్లు పంపిణీ

రామకుప్పం, డిసెంబర్ 25 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో, నియోజకవర్గ అధిష్టానం సహకారంతో కడ నిధులను వినియోగించి గ్రామా లకు ఎల్ ఇ డి తేలికగా అందిస్తున్నారు.ఉని సిగానిపల్లి పంచాయతీ అన్ని గ్రామాలకు వీధి దీపాలు ఏర్పాటు చేసినందుకు ఉని సిగానిపల్లి గ్రామ పంచాయితీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజే సారు. కార్యక్రమంలో రామ్మూర్తి, జయశంకర్, శంకరాచలం,మనేష్, మహేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు

రోటరీచే పేదలకు దుప్పట్లు పంపిణీ

పుంగనూరు,డిసెంబర్ 25 ప్రభాతవార్త చలికాలంలో ఎటువంటి వసతి లేక రోడ్డు వెంబడి నివసించే వారికి పుంగనూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ సందర్భంగా స్థానిక సిఎస్ఐ చర్చి వద్ద యాచకులకు జరిగిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నానబాల గణేష్ రాజారెడ్డి అనిల్ కుమార్ భాస్కర్ జట్టి వేణుగోపాల్ డాక్టర్ పూల ప్రభాకర్ డాక్టర్ చరణ్ కుమార్ సుధాకర్ రెడ్డి రోటరీ సభ్యులు వేణుగోపాల్ తదితరులు సి.ఎస్.ఐ చర్చ్ బృందం వారు యాచకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రిస్మస్ సందడితో ట్రాఫిక్ అంతరాయం

చిత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:చిత్తూరు నగర పరిధిలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా క్రైస్తవులు షాపింగ్‌కు రావడంతో నగరంలో నిత్యం రద్దీగా వుండే చర్చి వీధిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర చికిత్స నిమిత్తం ఎదైనా అంబులెన్స్‌లో రోగి వెళ్ళాలనుకున్నా ఈ దారి ఒక్కటే వుండటంతో ఇబ్బందులు తప్పని పరిస్థితి ఏర్పడింది. క్రిస్మస్ సందడి సందర్భంగా చర్చి వీధిలో రోడ్డుకు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు పెట్టడం, పెద్ద సంఖ్యలో రోడ్డుపై ప్రజలు వుండటంతో ఈ వీధి మొత్తం క్రిక్కిరిసింది. ఈ పరిస్థితి రాత్రి 8.30 గంటల వరకు కొనసాగింది. ట్రాఫిక్ పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించినా ఫలితం కన్పించలేదు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గుడిపాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ రోజైన గురువారం క్రైస్తవులు మండల పరిధిలోని అన్ని చర్చిలను అందంగా అలంకరించి చర్చిల్లో భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తును పూజించి ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని గుడిపాల పంచాయతీ ఇందిరానగర్ హరిజనవాడ చర్చిలో చిత్తూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి తుమ్మల లిలిత, రవినాయుడులు క్రైస్తవ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రతి క్రైస్తవుడు క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకోవాలని వారు ఆకాంక్షించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సదుం డిసెంబర్ 25 ప్రభాతవార్త సదుం, గొంగివారి పల్లె, మిట్టపల్లి,గుండ్లూరువారి పల్లె, నడిగడ్డ, గ్రామాలలోని చర్చి లలోను,కల్లూరు బీసీ కాలనీలోని క్రైస్ట్ చర్చిలో క్రిస్టమస్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు చర్చల్లో క్రిస్మస్ ప్రార్థనలు జరుపుకు న్నారు. పాస్టర్ ధనరాజ్ ఏసుప్రభు ప్రేమ స్వరూపిఅనిక్షమించేగుణంకలిగినవారిని పాపులను రక్షి ంచుకొరకే భూలోకానికి అవతరించారన్నారు. అనం తరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సుశీల, టైటస్, రీన, రాజేష్, మాజీ ఎంపిటిసి కోదండ రామయ్య చంగల్ రాయలు పాల్గొన్నారు.

పలమనేరులో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

పలమనేరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త: పలమనేరులో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎంబిటి రోడ్డులోని సిఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. క్రిష్టియన్ పిల్లలు పూల గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రిష్టియన్ సోదరులతో పాటు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్‌గా పిలుస్తామని ఆయన క్రిష్టియన్లకే కాదు అందరికీ దేవుడని కొనియాడారు. చర్చి ఫాదర్లు, ఫాస్టర్లు ఎమ్మెల్యేకి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలు ఎమ్మెల్యేకి విన్నవించారు. టిఎస్ అగ్రహారం రహదారిలోని ఘోరీతోపు చుట్టుపక్కల ఆక్రమణలకు గురవుతోందని పూర్తి స్థాయిలో ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కల్పించాలని కోరారు. అలాగే ఘోరీ తోపులోని పురాతన భవనాలు శిథిలావస్థలో వున్నాయని వాటిని మరమ్మత్తులు చేయాలని సూచించారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు తెలుగుదేశం కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

మేల్‌మరవత్తూరుకు ఓం శక్తి మాత మహిళలు

పలమనేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త: పలమనేరు మున్సిపాల్టీ పరిధిలోని గంటావూరు బిసి కాలనీలో వెలసిన ఓంశక్తి మాతగుడిలో మాలలు ధరించి దీక్షలో ఉన్న మహిళలు గురువారం సాయంత్రం 4 బస్సుల్లో తమిళనాడు రాష్ట్రం మేల్‌మరవత్తూరుకు బయలు దేరారు. గుడి ఛైర్మన్ మురుగన్ తన స్వంత ఖర్చులతో భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి వీరిని మేల్‌మరవత్తూరు తీసుకు వెళ్ళారు. అమ్మవారి దర్శనంతో దీక్షలు ఉప సంహరించిన అనంతరంతిరిగి పలమనేరుకు తీసుకు వస్తారు. మహిళలు మాలలు ధరించి మేల్‌మరవత్తూరు వెళ్ళడం ఇది మొదటి విడత అని రెండో విడత, మూడో విడత కూడా మాలలు ధరించిన వారికి కూడా ఉచిత ప్రయాణం ఉంటుందని చైర్మన్ తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణీకులకు ఇళ్ళవద్ద నుండే టికెట్ బుకింగ్

పలమనేరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ఆర్టీసీ ప్రయాణీకులు ఇక ఇళ్ళ వద్ద నుండే టికెట్ బుకింగ్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ అల్తాఫ్ తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పలమనేరు ఆర్టీసీ బస్టాండుకు విచ్చేశారు. ప్రయాణ సౌకర్యాలు గురించి అక్కడి ప్రయాణీకులును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సెల్‌ఫోన్‌లో వనమిత్ర ఆప్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం కల్పిస్తూ ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 9552300009 నెంబర్‌కు ఫోన్‌చేసి హాయ్ అని మెసేజ్ పంపితే కనెక్ట్ అవుతుందని వివరించారు. ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్ళాలో తెలియజేస్తూ లాగిన్ చేస్తే టికిట్ ధర్ తెలియజేస్తుందని ఈ ప్రకారం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని తెలిపారు. అలాగే కార్గో సేవలు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలమనేరు డిపో నుండి పలమనేరు'- తిరుపతి, చిత్తూరు-పలమనేరు, పలమనేరు-బెంగళూరుకు కూడా అదనపు బస్సులు నడుపుతున్నట్లు వివరించారు.

పాకాల అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహన సభ

పాకాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త పాకాల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో గురువారం మనుధర్మ శాస్త్రం దహన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో భవన కార్యదర్శి డిఆర్ ప్రకాష్ (గణేష్) మాట్లాడుతూ అసమానతలకు, అన్యాయాలకు, అక్రమాలకు, అవినీతికి వివక్షతకు ప్రతిరూపం మనుధర్మ శాస్త్రం అని అన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దహనం చేశారన్నారు. ఆయన వారసులైన మనం ఆయన ఆలోచనలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాబ్జి మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రతి వ్యక్తి మానవ హక్కులు విధులు, బాధితులు కల్పించి ప్రపంచంలోనే పెద్ద రాజ్యంగా గుర్తింపు పొందిందన్నారు. ఆనందయ్య, జయదేవ్ మాట్లాడుతూ మనకు అంబేద్కర్ మార్గమే తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ సభ్యులు నాగరాజా, శివప్రసాద్, ప్రభాకర్, ప్రభు, రెడ్డప్ప, శ్రీరాములు, ఆది కేసులు, రాజేంద్ర, నరసింహులు, విశ్వనాథం, ఆంజనేయులు, జై బాల, భవన కమిటీ సభ్యులు జగన్నాథం, సభ్యులు పాల్గొన్నారు.

వి.కోటలో శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష

వి.కోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త : గణిత పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తిరుపతి విశ్వం సైనిక్, నవోదయ పోటీ పరీక్షల కేంద్రం అధ్వర్యంలో విద్యార్థులకు ఈనెల 28వతేది శ్రీ రామానుజన్ గణిత ప్రతిభాపరీక్షను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈపరీక్షలకు సంబంధించి వి.కోటలోని సత్యసాయి నగర్‌లో ఉన్న సత్ యసాయి ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5-8తరగతులు చదువుతున్న విద్యార్తులు అర్హులన్నారు. మొదటి బహుమతిగా రూ 15వేలు, రెండో బహుమతిగా 10వేలు, మూడో బహుమతిగా రూ 5వేలు, ప్రశంసాప త్రాలు అందించడం జరుగుతుందన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అటల్ బీహార్ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు

పూతలపట్టు, డిసెంబర్ 25, ప్రభాతవార్త పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు కేంద్రంలో అటల్ బీహార్ వాజ్‌పేయి 101వ జయంతిని పూతలపట్టు మండల బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి పాల్గొన్నారు. ముందుగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు బిజెపి నాయకులు శంకర్ నాయుడు భాస్కర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పి. కొత్తకోట సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పూతలపట్టు, డిసెంబర్ 25, ప్రభాతవార్త పూతలపట్టు మండలం పి. కొత్తకోట సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పండుగను ఘనంగా విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించామని వసతి గృహ సంక్షేమ అధికారి జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకుపాటలపోటీలు,డాన్స్ పోటీలునిర్వహించిబహుమతులుఅంద జేసారు.

తవణంపల్లెలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తవణంపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ఏసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని గురువారం మండలంలోని క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు అరగొండ కొత్తబస్టాండు సమీపంలోని ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో పాస్టర్ గాబ్రియేల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించి ఏసు ప్రభోదాలను వివరించారు. అలాగే చర్చి ద్వారా దాత పార్థసారధినాయుడు సహకారంలో అరగొండ సింగిల్ విండో ఛైర్మన్ ఎ.రంజిత్‌రెడ్డి చేతుల మీదుగా సుమారు 150 మందికి దుప్పట్లును పంపిణీ చేశారు. అలాగే చెంగల్‌రెడ్డి కాలనీలోని కల్వరి మహిమా మందిరంలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిరహించారు. అలాగే మండలంలోని అరగొండ, ఎగువమత్యం, దిగువమత్యం, తడకర, తవణంపల్లె, ఐరాల క్రాస్, కొండ్రాజుకాల్వ, స్వస్థిక్‌నగర్, వీర్లగుడిపల్లె, పట్రపల్లె, ఈచనేరి తదితర గ్రామాల్లోని సీఎస్ఐ, రోమన్ క్యాథలిక్ చర్చిలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.

ఐరాలలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

ఐరాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త: మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు గురువారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈమేరకు మండలంలోని చిగరపల్లె, చినకాంపల్లె, ఐరాల, పాతపాళ్యం తదితర గ్రామాల్లోని సీఎస్ఐ, రోమన్ క్యాథలిక్ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే చర్చిలలో ప్రత్యేకప్రార్థనలు, దీపారాధనలు చేయడంతో పాటు ఏసుక్

తిరుపతి డివిజన్

సత్యవేడు మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సత్యవేడు, డిసెంబరు 25 ప్రభాతవార్త: మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా మండలంలోని క్రైస్తవ ప్రార్థన మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. పట్టణంలోని సీఎస్ఐ ఓల్డ్ చర్చి, క్యాథలిక్ చర్చి, అపోస్తలిక్ చర్చి పెంతేకొస్తూ చర్చి, లూథరన్ చర్చి తదితర చర్చిలలో బుధవారం రాత్రి నుంచి ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు క్రీస్తు బోధనలు, శాంతి సందేశాన్ని చదివి వినిపించారు. పలువురు క్రైస్తవ వేషధారణలో పట్టణంలో తిరిగారు. క్రిస్మస్ పర్వదినాన్ని అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఖాళీలకు దరఖాస్తు చేసుకోండి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని ఇంజనీరింగ్,పారిశుద్ధ్యం శాఖలో ఖాళీలకు సంబంధించి అవుట్ సోర్సింగ్ ద్వారా భర్తీ చేయుటకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ భవాని ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో 6 పారిశుద్ధ్య విభాగంలో 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన వివరించారు.ఈ పోస్టులకు 2026 జనవరి 6 లోపల దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. రెండు విభాగాల్లో దరఖాస్తుకు 7వ తరగతి పాసైన వారు అర్హులని వివరించారు. పబ్లిక్ హెల్త్ శాఖకు సంబంధించిన 8 పోస్టులను ఓసి జనరల్ 2 ఓసి మహిళ 1 ఎస్ జనరల్ 1 ఉమెన్ 1 బిసి ఏ మహిళ 1 అంగవైకల్యం కల్గిన మహిళకు 1 ఎస్టి 1 పోస్టులకు దరఖాస్తులు కోరామన్నారు.వారికి జీతం రూ.21వేలతో పాటు ఇపిఎఫ్,మరియు ఇఎస్ఉ ఉంటుందని కమిషనర్ తెలిపారు.అలాగే ఇంజనీరింగ్ విభాగంలోని 6 పోస్తులకు ఓసి జనరల్ 2,మహిళ 1 ఎస్ మహిళ 1 బిసిఏ మహిళ 1 అంగవైకల్యం మహిళలకు 1 పోస్టు కేటాయించినట్లు వివరించారు. నెలకు జీతం రూ.18,500లు ఉంటుందన్నారు.

కరుణకు ప్రతిరూపం అనురాగానికి ఆద్యుడు ఏసు ప్రభువు

బియ్యపు మధుసూధనరెడ్డి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త

కరుణకు ప్రతి రూపం అనురాగానికి ఆద్యుడు ఏసు ప్రభువు అని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా ఆయన లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి పాధర్ ద్వారా ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివాసులు. పఠాన్ ఫరీధ్ఖాన్, షేక్ సిరాజ్బాషా, ముద్దమూడి రవి, సురేష్, కంఠాఉదయ్కుమార్, బాలిశెట్టి శేఖర్ డాక్టర్ శంకర్, డాక్టర్ యశ్వంత్రెడ్డి, కోళ్ళూరు హరినాథ్నాయుడు, పసల సురేష్, సిఆర్డిరమణ, రంగయ్య, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

శత వసంతాల గోడ పత్రికల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వసంతాలను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన గోడ పత్రికలను గురువారం ఇక్కడ ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ కార్యదర్శి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా సుధీర్ఘ పోరాటాల ఫలితంగా నేడుదేశంలో సామాన్య ప్రజలకు శ్రామిక వర్గాలకు విద్యార్థి యువకులకు ప్రయోజనం కల్గుతుందన్నారు. పోరాటాల ఫలాలను నేడు సమాజంలోని అన్ని వార్గల వారు అనుభవిస్తున్నారని వివరించారు. జనవరి 18 ఖమ్మంలో జరిగే శత వసంతాల వేడుకలకు జనం తరలి రావాలని, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, అయ్యప్ప, గిరి, బాబు రాజ్,కృష్ణయ్య, నాగరాజ్,సాంబశివ దయాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో తాడేపల్లి ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని గురువారం తాడేపల్లి ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్కు జనసైనికులు ఘనస్వాగతం పలికారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద జనసేన పార్టీ కార్యకర్తలు ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. చైర్మెన్ కొట్టెసాయి స్వామిఅ మ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆయనకు దర్శన ఏర్పాట్లను ప్రోటోకాల్ ఎఇఒ మోహన్,ఎపిఆర్ఒ రవి పర్యవేక్షించగా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు పగడాల మురళితో పాటు జనసేన పార్టీకి చెందిన యువకులు పాల్గొన్నారు.

పరశురామేశ్వరుని సన్నిధిలో అర్కాయాలజి శాఖ అధికారి

ఏర్పేడు,డిసెంబర్ 25 ప్రభాతవార్త

ప్రముఖ శైవక్షేత్రంగా విరాలజిల్లుతున్న ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో గురువారం ఆర్కియాలజీ సర్వే సూపరింటటెండెంట్ డిబెన్ద్రనాథ్ బోయి బాబు కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. పురావస్తుశాఖ పర్యవేక్షణలో నడుస్తున్న ఆలయంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరుని దర్శించుకున్న వారు ఇక్కడ పురావస్తుశాఖ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. వారికి ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు అభివృద్ధి చేపట్టిన పనులకు సంబంధించి వివరించారు. ఇక్కడ భక్తుల తాకిడికి అనుగుణంగా సత్రాలు నిర్మించాల్సి ఉందని వివరించారు. ఏర్పాట్లును ఆలయ ఇఒ రామచంద్రారెడ్డి పర్యవేక్షించారు.

ప్రతి గ్రామానికి సిమెంటురోడ్లు అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎంఎల్ఏ

తొట్టంబేడు,డిసెంబర్ 25 ప్రభాతవార్త శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లునుశోభాయవ మానంగా నిర్మించుటకు ప్రణాళికలు రూపొందించుకొని దశల వారిగా చేపడుతున్నట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్ంరెడ్డి అన్నారు.గురువారం ఆయన మండలంలోని చేమూరు గ్రామంలో సిమెంటురోడ్డు పనులకు భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా సుధీర్రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధికి నిధుల కొరత లేకుండా మంజూరు చేస్తున్నారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ముఖ్యంగా రోడ్లకు ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నారని వివరించారు. గత పాలకులు గతుకుల రోడ్లను అప్పగిస్తే తాము వాటిని సింగారిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ సిమెంటు రోడ్డు అలాగే ఆర్అండ్బి రోడ్లను తారు రోడ్లుగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ప్రయాణ కాలం తగ్గించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు, మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు, ఎంపిడిఓ సురేంద్రకుమార్ బాబు, ఎఇ ప్రీతి,కార్యదర్శి పావని, యూనిట్ ఇన్చార్జి లెక్కల మురళినాయుడు, కమల్, బోనుపల్లి రామానాయుడు, వాసునాయుడు,కొన్నలరమేష్,పవన్, గున్నయ్య, చంద్రాంరెడ్డి, సంజీవరెడ్డి, రాఘవరెడ్డిలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో స్పోర్ట్స్ అకాడమి ఏర్పాటు

తొట్టంబేడు,డిసెంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో క్రీడాకారులను ప్రోత్సహించుటకు నూతనంగా ఏర్పాటు చేసిన సంకల్ప స్పోర్ట్స్ అకాడమి ఎంతో ప్రయోజనకరమైనదని గంగల పూడి గిరిధర్రెడ్డి అన్నారు. ఆకాడమిని ఆయన గురువారం ప్రారంభించారు.ఇక్కడ వాలీబాల్ టోర్నమెంట్ను కూడా ఆయన ప్రారంభించారు. శ్రీకాళహస్తిలో క్రీడాకారులున్నారని కానీ వారిని ప్రోత్సహించుటకు తగిన సదుపాయాల్లేదన్నారు. ప్రైవేటు ఆకాడమిలే శరణ్యంగా ఉన్నాయన్నారు. గతంలో ఇక్కడ టెన్నిస్ టోర్నమెంట్ను రిపబ్లిక్క్లబ్ నిర్వహించి దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతి చెందారన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించారని వివరించారు.క్రీడాకారుల్లో ఆసక్తిని ప్రోత్సహించుటకు ఈ అకాడమి ఎంతగానో సహకరిస్తుందని వివరించారు.ఇక్కడ అన్ని రకాల క్రీడల్లో యువతకు శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు.

మెరుగైన సేవలపై భక్తుల సంతోషం

తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:

భక్తులకోసం నాణ్యతతో లడ్డూలు, అన్నప్రసాదాలు ఇతరత్రా సేవలందిస్తున్న టిటిడి పనితీరుపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం చైర్మన్ బిఆర్నాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, పోటు ఏఈఓ,పేష్కార్ మునిరత్నంతో కలసి బూందీపోటును, లడ్డూల తయారీని, కౌంటర్లను సందర్శించారు. అక్కడ భక్తులను పలకరించి వారినుండి సేవలపై సమాచారం రాబట్టారు.

త్రిముఖ మూవీ ప్రమోషన్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

త్రిముఖ ట్రైలర్ పాన్ ఇండియా వ్యాప్తంగా విశేష అధరణ రావడంతో అ చిత్ర యునిట్ ప్రొమోషన్స్ తిరుపతి లో జరుపుకున్నారు. అకిరా డ్రిమ్ క్రియేషన్స్ లో యోగేష్ హీరోగా అక్రతి అగర్వాల్ హిరోయిన్ గా జనవరి 2న విడుదల కాబోతున్న త్రిముఖ మూవీ సస్పెన్స్ సైకాలాజికల్ థ్రిలర్ మువీగా అందరని ఆకట్టుకుంటందన్నారు ఆ మువి ప్రొడ్యూసర్ మద్దాలి సత్య శ్రీదేవి. ఈ మూవిలో ఏసిపి శివాణి పాత్రలో సనీలియాన్ పర్ప్ మెన్స్ విశేషంగా ఆకట్టుకుంటుందని ఆ చిత్ర యునిట్ తెలిపారు. ఆ చిత్ర డైరెక్టర్ రాజేశ్వవర్ తొలి చిత్రం కావడంతో అందరు నచ్చే కథాంశంతో విడుదల చేయబోతున్నామన్నారు. చిత్రంలో అందరూ కొత్త వారు అయినప్పటి నటనలో విశేష ప్రతిభ కనబరిచారన్నారు. తప్పక ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు.

సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తుడా చైర్మన్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటన నేపథ్యంలో తిరుపతికి విచ్చేసిన సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

డాలర్స్ దివాకర్ రెడ్డితో దంపూరు భాస్కర్ యాదవ్ భేటీ

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దంపూరు భాస్కర్ యాదవ్ తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శలవాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

తిరుపతి విద్య, డిసెంబర్ 25 ప్రభాత వార్త ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆప్యా యం గా, ఆనందోత్సాహాలతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా ప్రేరణ బృందం సాంటా క్లాజ్తో కలిసి నాలుగు ఎన్జీవోలను సందర్శించి, అక్కడి పిల్లలు, వృద్ధులతో కలిసి క్రిస్మస్ పండుగను ప్రత్యేకంగా జరుపుకుంది.ఈ వేడుకల ద్వారా ప్రత్యేక ప్రతిభ కలిగిన పిల్లలు, దృష్టి భిన్నత కలిగిన పిల్లలు, అనాథ బాలబాలికలు, వృద్ధాశ్రమాల్లో నివసిస్తున్న వృద్ధులు ఆనందంగా భాగస్వాములయ్యారు. సాంటా క్లాజ్ను ప్రత్యక్షంగా చూసి, అతనితో కలిసి ఆడుతూ, నవ్వుతూ గడిపిన క్షణాలు వారందరికీ మర్చిపోలేని అనుభూతిగా నిలిచాయి. ప్రేరణ బృందం ఈ సందర్భంగా ..స్నాక్స్ పంపిణీ చేయడంతో పాటు ప్రేమ, ఆప్యాయత, పండుగ ఉల్లాసాన్ని పంచుకుంది.ఈ సందర్భంగా ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శిరీష,దివ్యవాణి మాట్లాడుతూ మేము సందర్శించే ఎన్జీవోలలోని పిల్లలకు క్రిస్మస్ వేడుకలు ఎంతో ప్రత్యేకమైనవన్నారు.భాగంగా ప్రేరణ బృందం సందర్శించిన ఎన్జీ వోలు,రాస్, అక్షయ క్షేత్రం, నవజీవన్, మాతృస్య ఫౌండేషన్, ప్రేరణ బృందం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పిల్లలకు ఆటలపోటీలు

తిరుపతి యూనివర్శిటీ క్యాంపస్, డిసెంబర్ 25 ప్రభాత వార్త

శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ గ్రామంలో శ్రీ పద్మావతి మహిళ యూనివర్సిటీ యూనిట్ ।, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.విశాలి ఆధ్వర్యంలో గురువారం పోషకాహార శిబిరం ఏర్పాటు చేయడమైనది. డా. ఎం.నిహారిక,అసిస్టెంట్ ప్రొఫెసర్ ,డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్ గ్రామప్రజలకు మరియు వాలంటీర్లకు పోషకాహారం మరియు సంతుల్యాహారం యొక్క ప్రయోజనాలను బోధించారు.గ్రామ ప్రజలు మరియు వాలంటీర్లు ప్లకార్డులు చేతబట్టి వీధుల్లో ర్యాలీలా వెళ్లి ప్రజల్లో పౌష్టికాహారం మరియు సంతులితాహారం పై చైతన్యం కల్పించారు. వాలంటీర్లు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఆపై గ్రామంలోనున్న పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించారు.

రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

పుత్తూరు రూరల్, డిసెంబరు 25 ప్రభాతవార్త:

పుత్తూరు రూరల్ మండలం నేసనూరు పంచాయతీ గట్టుకు చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ రమేష్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దింది. గురువారం నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆయన స్వగృహంలో ఉన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలు

పుత్తూరు రూరల్, డిసెంబరు 25 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని భారతరత్న ముద్దు బిడ్డ అటల్బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పుత్తూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు పాల్గొని మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి దేశం అభివృద్ధి కోసం నిరంతరం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓబీసీసెల్ జిల్లా కార్యదర్శిగా కైలాసంని శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎం.ఎస్.శేఖర్, మహదేవరాయులు, డిల్లీబాబు, సుబ్రహ్మణ్యంరాజు, జగదీశ్వర్రాజు, మండల అధ్యక్షుడు బైగిరి ప్రసాద్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్వేడుకలు

వడమాలపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త:

క్రిస్మస్ పర్వదినాన్ని మండలంలోని క్రైస్తవ సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ది చర్చి ఆఫ్ నజరేతు పాస్టర్ జాన్వెస్లీ గురువారం వేకువ జామున నుంచే చర్చిలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిం చాలని ప్రార్థనలు చేశారు. చర్చికి వచ్చిన పేదలకు వస్త్రదానం, అన్నదానం చేశారు. మండలంలోని హైబ్రోన్ చర్చి, ది చర్చిలలోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

విజయపురం మండలంలో మాజీ మంత్రి రోజా సుడిగాలి పర్యటన

విజయపురం, డిసెంబరు 25 ప్రభాతవార్త: విజయపురం మండలంలో మాజీ మంత్రి రోజా గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా మొదటి మహారాజపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైసీపీ కార్యదర్శి కోట ఆనంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత కోసలనగరం గ్రామంలో వైసీపీ కార్యదర్శి నాగయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామంలో మునెమ్మ కుటుంబాన్ని పరామర్శించి, మండల కేంద్రమైన విజయపురంలో వైసీపీ కార్యదర్శులు రాంబత్తయ్య, కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని పన్నూరు దళితవాడలో సర్పంచ్ కుమార్ కిరుభా కుమార్ నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గజమాలతో మాజీ మంత్రి రోజాని సత్కరించారు. అనంతరం ఆలపాకం కండ్రిగలో వైసీపీ నాయకుడు నారాయణరెడ్డిభార్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎంపీపీ మంజు బాలాజీ, వైస్ ఎంపీపీ కన్నెమ్మ, వైసీపీ నాయకులు గుణశేఖర్రెడ్డి, శివరాజు, శేఖర్రాజు, సతీష్ యా దవ్, చెంచు వరప్రసాద్, హరిబాబు యాదవ్, కుమార్, ప్రసన్న కుమార్, మురళీకృష్ణారెడ్డి, నారప్ప రాజు, చలపతి, గోవిందరాజులు, కుమార్రెడ్డి, భాస్కర్రెడ్డి, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాచకుడిని చేరదీసిన టీడీపీ నాయకులు

విజయపురం, డిసెంబరు 25 ప్రభాతవార్త: యాచకుడిని టీడీపీ నాయకులు చేరదీసిన సంఘటన మండలంలో ఇళ్ళత్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని ఇళ్ళత్తూరు గ్రామంలో భిక్షమెత్తుకుంటున్న ఒక వ్యక్తిని టీడీపీ నాయకులు పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు చుక్క ధనంజయ యాదవ్, కోసల నగరం సింగిల్విండో అధ్యక్షుడు బాబుయాదవ్, మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఏళుమలైలు చేరదీసి అతనికి కొత్త దుస్తులు ధరించి, రుచికరమైన భోజనం పెట్టారు.

గురవరాజు పల్లిలో ఎమ్మెల్యేచే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

రేణిగుంట, డిసెంబర్ 25 ప్రభాతవార్త. చంద్రబాబు ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా పల్లె పండుగ 2.0 ద్వారా సుపరిపాలనే ధ్యేయంగా రేణిగుంట మండలం గురవరాజు పల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మహిళలు స్వాగత నీరాజనాలు పలికి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం ఆయన సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల వాగ్దానాలను ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ అమలుపరుస్తున్న గొప్ప ప్రజానేత అని ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి,రాష్ట్ర వడ్డెర సంఘం కార్యదర్శి దేవేళ్ళ రమణ, టిడిపి మాజీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అన్నసంపల్లి భాస్కర్ రెడ్డి, తూకివాకం మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నాదమునిరెడ్డి, పెద్ద సంఖ్యలో టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్పాయ్ జయంతి వేడుకలు

చంద్రగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త: భారతరత్న, దివంగత మాజీ ప్రదాని అటల్ బీహారీ వాజ్పాయ్ ఆశయ సాధనకు ప్రదాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నట్లు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు టి.సుబ్రమణ్యం యాదవ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, మండల అధ్యక్షుడు కాకిమాను మునిరాజ తెలిపారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద గురువారం వాజ్పాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్పాయ్ పాలనలో ప్రవేశపెట్టిన గ్రామీణ సడక్ యోజన, అంత్యోదయ, సర్వశిక్ష అభియాన్, జీవనజ్యోతి వంటి అనేక పథకాలను ప్రదాని నరేంద్రమోడీ విజయవంతంగా ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేక్కటచేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సునీల్ యాదవ్, కార్యవర్గ సభ్యులు సంగీతం దొరస్వామి, మండల ప్రదాన కార్యదర్శులు శశికుమార్, ఇందుశేఖర్, టిఎవి ప్రసాద్, మోహన్రాజు, పుష్పలత భాయ్, పురుషోత్తం రెడ్డి, దళిత నాయకులు నరేష్కుమార్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో శరవేగంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

– ఏర్పాట్లుపై సమీక్షించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి

తిరుపతిరూరల్,డిసెంబర్25 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శరవేగంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 30వ తేదీన నిర్వహించే వైకుంఠ ద్వారా దర్శన ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి గురువారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఆలయంలోని కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 3:30 గంటల నుంచే వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించేలా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం ముఖద్వారంతో పాటు వైకుంఠ ద్వారాన్ని సువాసనలు వెదజల్లే పరిమళ భరిత పుష్పాలు, పత్రాలతో భక్తులకు ఆకట్టుకునేలా అలంకరణ చేయాలన్నారు. ప్రతి ఏటా తెచ్చిన విధంగానే దేశ విదేశాల నుంచి పుష్పాలు తీసుకురావాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు, తోపులాటలకు జరగకుండా పటిష్టమైన క్యూ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వైకుంఠ ద్వార దర్శన భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు పంపిణి చేయాలని సూచించారు.

వాడ వాడలా ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

నారాయణవనం, డిసెంబర్ 25 ప్రభాతవార్త : మండలంలో క్రైస్తవసోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థన మందిరాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మండలంలోని భీమునిచెరువులోని లూథరన్ చర్చ్లో ఫాస్టర్ల ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వివిధరకాల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. అలాగే మండలంలోని బ్రాహ్మణాతాంగేల్లో ఫైర్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు వృద్ధులకు చీరలు, విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్లను అందజేశారు. అన్ని దళితవాడల్లో వెలసిన క్రైస్తవ మందిరాల్లో క్రీస్మస్ పండుగను జరుపుకున్నారు.

స్థిత ప్రజ్ఞుడు భారతరత్న వాజ్ పాయ్.....

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని లూథరన్ మైఖేల్ చర్చి, పాలవల్లివారి వీధిలోని షారోన్ ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సోదర భావంతో పాటు ప్రేమకు ప్రతిరూపమైన క్రిస్మస్‌ను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆమె పాల్గొని బైబిల్ చదివి పాస్టర్లు ఇచ్చిన సందేశాన్ని విన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఆమెను దీవించి ఘనంగా సన్మానించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పాస్టర్ల సంక్షేమానికి నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఇది క్రైస్తవులకు ప్రభుత్వ కానుక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, టిడిపి నేతలు పచ్చా మాధవనాయుడు, అలవల శ్రీనివాసులు, కె.శ్రీధర్, ఆలీభాయ్, పామూరు మునుస్వామి, హనుమంతరావు, చిట్టేటి పెరుమాళ్లు, పాస్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

ఘనంగా హిందూ సమ్మేళనం

గూడూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: హిందువులందరూ సంఘటితం అవ్వాలని ప్రణవాత్మానంద సరస్వతి స్వామి వారు స్థానిక రెండవ పట్టణంలోని శ్రీ రామ్ నగర్ పార్కు నందు హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిరామిక్ కాలేజ్ వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి నగర సంకీర్తన జరిగింది. అనంతరం హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీప్రణవాత్మానంద స్వామి వారు మాట్లాడుతూ హిందువులందరూ అసంఘటితంగా ఉన్నారని ఇంకా జాగ్రత్త అవ్వాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత గ్రామీణ వికాస్ ప్రముఖ్ తిరుపతయ్య, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బిజెపి ఏబీవీపీ కార్యకర్తలు మహిళా మూర్తులు విద్యార్థులు ప్రసన్నాంజనేయ స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి టిడిపి పెద్దపీట

కోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. గురువారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని శ్యామసుందర పురంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సూచనల మేరకు జలీల్ అహ్మద్ 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడటంలో క్రైస్తవులు ముందుంటున్నారని చెప్పారు. పాస్టర్లకు గౌరవవేతనం ప్రారంభించింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పారు. రాష్ట్రంలో 44,812 మంది క్రైస్తవులకు 22 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందజేశారని తెలిపారు. 8,327 మంది పాస్టర్లకు 5 వేలు చొప్పున గౌరవ వేతనం కూటమి ప్రభుత్వం అందజేసిందని తెలిపారు. సమాజ సేవలు క్రైస్తవ సంస్థలు కీలకంగా ఉంటాయన్నారు. విద్యా రంగంలో క్రైస్తవ సంస్థలు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. ఆయన క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, ఎంపిటిసి సభ్యులు దారా సురేష్, పోలమ్మ, పల్లం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

పెళ్లకూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ప్రజల యొక్క గృహ నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వం ఉచితంగా ఇసుక పాలసీను తీసుకుని వస్తే దీనిని అవకాశంగా తీసుకున్న ఇసుక అక్రమ రవాణా దారులు ఇసుకను అక్రమ మార్గాల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో ఉన్న స్వర్ణముఖి నది నుంచి పుల్లూరు, రావులపాడు, కప్పగుంట కండ్రిగ, తాల్వాయిపాడు, యడపూడి గ్రామాల వద్ద నదిలోకి ర్యాంపులు ఏర్పాటు చేసుకుని అక్రమ మార్గాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను అక్రమంగా మేనకూరు లో ఉన్న పరిశ్రమలకు శ్రీకాళహస్తి, బెంగళూరు, చెన్నై ముఖ్యమైన నగరాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాను గ్రామస్తులు అనేక పర్యాయాలు అడ్డుకున్నప్పటికీ అక్రమార్కులు ఇసుక దందా మాత్రం ఆగడం లేదు. ఈ ఇసుక అక్రమ రవాణా గురించి ప్రజలు అనేకసార్లు ఆందోళన చేసినప్పటికీ ఈ అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదు. గురువారం నాడు ముమ్మారెడ్డిగుంట వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తూ అతివేగంగా ప్రయాణిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకోవడంతో వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ వాహనాల అతివేగం శబ్దాల కారణంగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతూ ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని భయపడుతున్నారు.

ఘనంగా మాజీ ప్రధానిజయంతి వేడుకలు

నాయుడుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: పట్టణంలో గురువారం మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయుడు పేట పట్టణ అధ్యక్షులు పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు అమరావతి రామయ్య, పుట్టు వీరయ్య, కలికి వెంకటేశ్వర్లు, పుట్టు సూరిబాబు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, బిజెపి యువ మోర్చా పట్టణ అధ్యక్షులు భాను, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంవి రావు ఫౌండేషన్ పదివేల సేవా కార్యక్రమాలు

కోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ఎంవి రావు ఫౌండేషన్ 2009లో ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 10వేల 700 సేవా కార్యక్రమాలను పూర్తి చేసిందని ఎంవి రావు ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ అన్నారు. గురువారం కోట మండలం చెందోడు గ్రామంలో ముప్పవరపు ఆదిలక్ష్మి నాలుగవ వర్ధంతిని పురస్కరించుకుని మహిళలకు చీరలు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అంతకుముందు ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, హరిప్రసాద్‌రావు, ఎం.శ్రీనివాసులు, ఎం.రాజ్యలక్ష్మి, ఎం.సుధారాణి, పద్మజ, వెంకట రవికిరణ్, సాయిసుమంత్, ధరణి, లహరి, న్యాయవాది శివప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా క్రిస్మస్ వేడుకలు

కోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ప్రపంచంలోకెల్లా అతిపెద్ద పండుగ క్రిస్మస్, ఏసు క్రీస్తు జన్మించిన రోజు మనందరికీ పండుగ రోజు అని హోలీప్రేయర్ రెవరండం డాక్టర్ బిషప్ ప్రదీప్‌కుమార్ అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కోట మండలం విద్యానగర్‌లోని హోలీప్రేయర్ చర్చిలో ప్రదీప్‌కుమార్ ప్రసంగించారు. శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసుప్రభువు సందేశం ఎప్పటికీ మార్గనిర్దేశనమన్నారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరి సుజాత, డాక్టర్ బెన్ని, పాస్టర్లు పాల్గొన్నారు. చిట్టేడు, రంగన్నగుంట, తిన్నెలపూడి, కోట, మద్దాలి, చిట్టేడు గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

సూళ్లూరుపేటలో వాజ్‌పాయ్ జయంతి

సూళ్లూరుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ జయంతిని గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు వద్ద వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రధానిగా దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఆరణి విజయ భాస్కర్‌రెడ్డి, తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, తుర్లపాటి శ్రీనివాసులు, ఇమ్మనేని చెన్నకేశవరావు, పాకం శివ, దుగ్గి రమేష్, తన్నీరు శేషగిరిరావు, బెజవాడ విజయమ్మ, సాగర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఓజిలి, డిసెంబర్ 25 ప్రభాతవార్త: మండలంలో క్రిస్మస్ పర్వదినం వేడుకగు గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని పలు చర్చిలు, ప్రార్థన మందిరాల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. సంఘకాపరులు దైవ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ శాంతి సామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ అన్నారు. ఓజిలి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినం

నాయుడుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినం సందర్భంగా నాయుడుపేట రూరల్ మండలం కలిపేడు గ్రామంలో వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టి ఆయన జన్మదిన ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట భాజపా గ్రామీణ మండల బాధ్యులు ఏవీఎస్ రవీంద్ర, మండల అధ్యక్షులు పి. రవి మండల ఉపాధ్యక్షులు కె గురు ప్రసాద్ రాజు, నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ చంబేటి వేణయ్య, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు మస్తానయ్య, వీరమ్మ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

నాయుడుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని పలు ప్రార్థనా మందిరాల్లో గురువారం జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సూళ్లూరుపేట పట్టణంలోని సెయింట్ మైకల్ లూథరన్ చర్చి, షారోన్ ప్రేయర్ హౌస్, నాయుడుపేట పట్టణంలోని సెయింట్ పీటర్ అండ్ పాల్ లూథరన్ చర్చ్‌లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి, శ్రీనివాసులు నాయుడు, కందల కృష్ణారెడ్డి, కరింబాయి చెంచయ్య, నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు సుధీర్‌రెడ్డి, అవధానం సుధీర్, నిత్యా కృష్ణారెడ్డి, చేవూరు చెంగయ్య, ఆబోతుల బాబు, లక్కీ బోయిన నాగరాజు, గుంటూరు లక్ష్మయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దలు, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా కామిరెడ్డి

తడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధిగా కామిరెడ్డి మురళిరెడ్డిని అధిష్టానం ప్రకటించింది తడ మండలం గ్రద్దగుంట పంచాయతీకి చెందిన కామిరెడ్డి మురళి రెడ్డి సుదీర్ఘకాలం టిడిపి పార్టీకి సేవలందించారు. వారు పార్టీకి చేసిన సేవ గుర్తించి అధిష్టానం జిల్లా కమిటీలో అవకాశం కల్పించింది.

అటల్ బీహారీ జయంతి వేడుకలు

తడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త: భారతరత్న దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుక గురువారం తడ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజారెడ్డి మాట్లాడుతూ వాజ్ పేయ్ మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేశారని దేశ అభివృద్ధికి బాటలు పరిచి ప్రపంచానికి భారత్ శక్తిని చూపించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో రమేష్, దయాలన్, చెంగారెడ్డి, మనోజ్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

బీద రవిచంద్రను అభినందించిన ఎమ్మెల్యే

వెంకటగిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ, ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర ను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సత్కరించి అభినందించారు. రవిచంద్రను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సరైన లీడర్‌ను ఎంపీ చేశారని ఎమ్మెల్యే రామకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. పలువురు నాయకులు కలిసి ఆయనను అభినందించారు.

ఇంచార్జి ఎంఈఓగా వెంకటేశ్వర్లు

బాలాయపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త: మండల ఇన్చార్జి విద్యాశాఖాధికారిగా కె.వెంకటేశ్వర్లును నియమిస్తూ డీఈవో కెవిఎన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ ఆదేశాల మేరకు మండల ఇన్చార్జి విద్యాశాఖాధికారిగా డక్కిలి ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు మండల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టారు.

మాజీ ప్రధాని ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎస్ఎస్ఆర్

వెంకటగిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త : దివంగత మాజీ ప్రధానమంత్రి వాజ్పాయి అడుగుజాడల్లో అందరూ పయనించాలని వెంకటగిరి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. మాజీ ప్రధానమంత్రి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, చెంజి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వెంకటగిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త: పట్టణ, గ్రామాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. వెంకటగిరి పట్టణంలోని ఆంధ్ర లూథరన్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విశ్వాసకులు పాల్గొని ప్రార్థనలో నిర్వహించారు.

ఇంటర్ స్కూల్ క్రికెట్ పోటీలు

గూడూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: రోటరీ క్లబ్, గూడూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి క్రికెట్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్ స్కూల్ క్రికెట్ పోటీలలో రెండవ రోజు విజేతలు గాయత్రి స్కూలు, జీవీఎస్ స్కూలు, ప్రాస్పరో స్కూలు, జడ్పీ హైస్కూల్ జట్లు ఈరోజు జరిగిన నాలుగు పోటీలలో మొదటి మ్యాచ్ గాయత్రి స్కూలు, జీవీఎస్ స్కూలు మధ్య నిర్వహించారు.

లోక రక్షకుడు యేసు క్రీస్తు

గూడూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: లోక రక్షకుడైన యేసు క్రీస్తు తన ప్రాణాలను శిలువ పై త్యాగం చేసిన ప్రేమ స్వరూపిణి, తనకు హాని చేసిన వారి సైతం క్షమించి దగ్గరకు తీసిన దైవ దూత అని గూడూరులోని సార్వత్రిక క్రైస్తవ ప్రార్థన మందిరం పాస్టర్ డానియేల్ పులా, రవికుమార్ పేర్కొన్నారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా ఆదివారం క్రైస్తవ సోదరులు ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సౌత్‌ఆంధ్ర లూథరన్ చర్చిలో పాస్టర్ ప్రశాంత్ కుమార్ క్రీస్మాస్ సందేశాన్ని అందించారు. అంబేద్కర్ నగర్‌లోని హోసన్నా ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గూడూరు పట్టణంలోని చర్చిలు క్రైస్తావులతో కిట కిటలాడాయి.

టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా జడపల్లి

బాలాయపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త: తిరుపతి పార్లమెంటు టిడిపి కార్యనిర్వహక కార్యదర్శిగా వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం మన్నూరు గ్రామానికి చెందిన జడపల్లి. కోటేశ్వరరావు గౌడ్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. మండలంలో టిడిపి పార్టీలో చురుగ్గా పాల్గొంటూ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ నాకు పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి పార్లమెంట్ అధికారప్రతినిధిగా ఊట్ల

తిరుపతి,డిసెంబర్ 25ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అటుపార్టీకి ఇటు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావసేవలందిస్తున్న ఊట్లసురేంద్రనాయుడుకు టిడిపి తిరుపతి పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధిగా పదవి లభించింది. పార్లమెంట్ కమిటీల నియమాకంలో సిఎం చంద్రబాబునాయుడు, యువనేత,రాష్ట్రమంత్రి నారా లోకేశ్‌పనితీరు ప్రామాణికంగా ఈ పదవిని అప్పగించారు. ఆయన గురువారం ఉదయం తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఊట్ల సురేంద్రనాయుడును కలసి అభినందనలు తెలిపి, దుశ్శాలువతో సత్కరించారు.

ప్రకటన 25-12-2025

సంగనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

తిరుపతి జిల్లా, డక్కిలి మండలం సంగనపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న క్రింద తెలిపిన చెరువులోని **మత్స్య సంపదను 1435** పనులకి అనుభవించుటకు గాను తేది **29-12-2025** సోమవారం ఉదయం 11.00 గంటలకు బహిరంగ వేలంపాట సంగనపల్లి గ్రామములోని సచివాలయం ఆవరణలో జరుగును. కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు క్రింద తెలిపిన ధరావతు చెల్లించి పాల్గొనగలరని. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల సమయములో తెలుసుకొనగలరు.

తరుచు సంఖ్య	చెరువు పేరు	కనిష్ట మద్దుతు ధర రూపాయలలో	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావతు రూ.
1	సంగనపల్లి చెరువు	56,000/-	1435 పసలీ	14,000/-

సం/- ఎం.రమేష్, పంచాయతీ సెక్రటరీ, సంగనపల్లి గ్రామపంచాయతీ, డక్కిలి (మం)

రోడ్డు కిరువైపులా ఫుట్ పాత్‌ల ఏర్పాటు అవసరం

-క్షేత్రస్థాయిలో పాదయాత్రతో పరిశీలించిన ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రోడ్ల పక్కన ఫుట్ పాత్‌లను ఏర్పాటుకు సంబంధించి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులతో కలసి క్షేత్ర స్తాయిలో పరిశీలించారు. పట్టణంలోని పానగల్ ఎపిసీడ్స్ కార్పొరేషన్ నుంచి పట్టణంలోని దేవస్థానం సమాచార కేంద్రం వరకు ఆయన నడిచి పరిశీలించారు. సాధ్యాసాధ్యాలను అధికారులతో సమీక్షించారు. అలాగే పొన్నాలమ్మగుడి నుంచి జలవినాయక ఆలయం వరకు ఫుట్ పాత్‌లను ఏర్పాటుకు పరిశీలించారు. ఈ ఏర్పాట్లు ఫిబ్రవరిలో జరిగే శివయ్య పండగ శివరాత్రి లోపల పూర్తి చేయాలని పనులు జనవరి నాటికి పూర్తి కావాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి ఇఒ డిబాపిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఆర్అండ్‌బి, తహశీల్దార్‌కు ఆదేశించారు. ఎంఎల్ఏతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు, గోపి,మధు, చంద్ర, పోలూరు శ్రీనివాసులు, బుజ్జి, ఆర్మగం టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు ఖాదర్‌బాషా,లక్ష్మణ్, పవన్, దొరబాబు, కరీం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

విజయపురం, డిసెంబరు 25 ప్రభాతవార్త: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతోందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని మహారాజు పురం గ్రామంలో యూత్ బాయ్ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విద్యార్థులకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే విజేతలకు బహుమతులు, నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకుడు రమేష్‌రాజు, కోసలనగరం సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ముని భాస్కర్‌రాజు, నగరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.రాజమ్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి ముని భాస్కర్‌రాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో చర్చిల్లో ప్రార్థనలు...పేదలకు సహాయం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని నాలుగు మండలల్లోని చర్చిల్లో బుధవారం క్రిస్మస్ సందర్భంగా శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వారి సహచర పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని లూథరన్ చర్చిలో సుధీర్ రెడ్డి, ఫాదర్ వద్ద ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు పార్టీ శ్రేణులు జి.విజయకుమార్ నాయుడు, కాసరం రమేష్, కంఠా రమేష్, సన్నీ ఉహా జయశ్రీ కుమార్‌పేట బాలాజి, నెమళ్ళూరు బుజ్జి పోలూరు శ్రీనివా సులురెడ్డి, ఆర్మగం, దొరబాబు, ఖాదర్‌బాషా, రాంబాబు, అనిల్‌గోపి,,మధు,చంద్ర, పవన్, ఖాదర్ బాషా, షఫీ, కరీం, షాకిర్‌అలీ, బ్యాంకు కరీం, రామకృష్ణ తదితరులు ప్రార్థనల్లో పాల్గొ న్నారు. బుధవారం రాత్రి నుంచి క్రైస్తవ సోదరులు ఆట పాటలతో గడిపారు.

శ్రీకాళహస్తిలో ...

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిత్యం ఆధ్యాత్మిక చింతనతో విరాలజిల్లుతుంది. ఈ నేపథ్యంలో గురువారం క్రిస్మస్ సందదర్భంగా కాసాతోటలోని లూథరన్‌చర్చి, కొత్తపేటలోని పునీతశౌరివారి చర్చి (కాథలిక్ చర్చి), ఐసిఐ, పెంతెకోస్తు, ఎల్ఇఎఫ్, బెతస్తప్రార్థనామందిరాలు, జెరూసలెంచర్చి, భక్తసింగ్‌చర్చి, పానగల్‌లోని చర్చి, ఎన్‌టిఆర్‌నగర్,చెంచులక్ష్మీ కాలనీ, ఎంజిఎం పక్కన చర్చి, తెట్టు వద్ద ఉన్న ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపకాంతులతో దేదీప్యమానంగా అలంకరించారు. పునీతశౌరివారి చర్చి వద్ద ఏసుక్రీస్తు జననాన్ని సవివరంగా తెలియజేసే రూపాలను మట్టిబొమ్మలతో ఆకర్షణీయంగా మలచడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

కాణిపాకం ఆలయానికి 11.50 లక్షలు విరాళం

కాణిపాకం, డిసెంబర్ 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న వివిధ పథకాలకు పలువురు భక్తులు గురువారం వేర్వేరుగా 11.50 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి తెల్లగుండ్లపల్లెకు చెందిన కుప్పు